# ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
# A.P. UNITED TEACHERS' FEDERATION

Recognised by the Govt. of A.P. Vide G.O. 15 Edn, Dt. 13.01.1988, Permanent Member of A.P.S.C.S.J. Staff Council vide G.O.Ms.No.287, G.A.D. Dt.9.7.1997

(AFFILIATED TO SCHOOL TEACHERS' FEDERATION OF INDIA)

Chennupati Bhavan, Gaganmahal Road No.7, Domalguda, Hyderabad-29, Ph: 040-27677242. email:aputf2000@yahoo.com, Website: aputf.org

President : N. NARAYANA 9490300577 | General Secretary : I. VENKATESWARA RAO 9490300570

| Honry.President | Associate President | Associate President | Treasurer | Secretary & Chief Editor |
|---|---|---|---|---|
| Ch. Subhash Chandra Bose | P. Babu Reddy | M. Samyukta | P. Manik Reddy | Ch. Ravi |


Lr. No.　　　　　　　　　　　　　　　　Date 07.12.2012

శ్రీయుత ముఖ్యకార్యదర్శి గారికి,
మాధ్యమిక విద్యాశాఖ,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
హైదరాబాద్.

ఆర్యా !

విషయం: భాషాపండితుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి.

***

పై విషయానుసారంగా పాఠశాల విద్యాశాఖలో పనిచేస్తున్న భాషా పండితులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ప్రాథమికోన్నత పాఠశాలల్లో 6,7 తరగతుల బోధనకు మరియు ఉన్నత పాఠశాలల్లోనూ స్టాఫ్ ప్యాట్రన్ ప్రకారం అన్ని సబ్జెక్టుల బోధనకు స్కూల్ అసిస్టెంట్ పోస్టులనే కెటాయిస్తున్న ప్రభుత్వం భాషా బోధనకు మాత్రం ఎస్‌జిటిలతో సమానమైన భాషా పండితులనే కొనసాగించడం జరుగుతున్నది.

ఎస్‌జిటి పోస్టులను దశలవారీగా అప్‌గ్రేడ్ చేసిన ప్రభుత్వం భాషా పండితుల పోస్టులను ఆ స్థాయిలో అప్‌గ్రేడ్ చేయడం లేదు. ఇది భాషా పండితుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని సూచిస్తున్నది. భాషా పండితులు తమకుగల కొద్దిపాటి పదోన్నతి అవకాశాలను పొందడంలోనూ తీవ్రమైన అన్యాయానికి గురౌతున్నారు.

ఈ అంశాలపై లోగడ పలుమార్లు గౌ।। ముఖ్యమంత్రిగారికి, మాధ్యమిక విద్యామంత్రిగారికి, తమకు ప్రాతినిధ్యం జరిపి భాషాపడింతుల సమస్యలను పరిష్కరించాలని విన్నవించియున్నాము. ప్రభుత్వం కూడా సానుకూలమైన హామీని యిచ్చినప్పటికీ ఆ సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదు.

ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా భాషాపండితులు రాష్ట్ర వ్యాప్త దశలవారీ ఆందోళనకు సిద్ధపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) భాషాపండితుల ఆందోళనకు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నది. వారి కోసం పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొనాలని నిర్ణయించింది. కనుక తక్షణమే ఈ క్రింది సమస్యలను పరిష్కరించి భాషాపండితుల ఆందోళనను నివారించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

1. అన్ని ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని భాషాపండితుల పోస్టులన్నింటినీ స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేయాలి.
2. స్కూల్ అసిస్టెంట్స్‌గా అప్‌గ్రేడ్ చేసిన భాషాపండితుల పోస్టులలో అర్హతకలిగిన సంబంధిత భాషా పండితులకే పదోన్నతులివ్వాలి.
3. స్కూల్ అసిస్టెంట్ (భాషలు) నియామకాలు / ప్రమోషన్ల కొరకు గ్రాడ్యుయేషన్ స్థాయిలో సంబంధిత సబ్జెక్టును **"తప్పనిసరిగా"** చదివి వుండాలనే నిబంధనను విధిస్తూ జిఓ నం. 11 మరియు 12 విద్య, తేది.23.01.2009కి తగిన సవరణ చేయాలి.
4. హైస్కూళ్ళలో ఉన్నత తరగతులు బోధిస్తున్న భాషా పండితులకు చెల్లిస్తున్న రు.100/-ల అలవెన్సును రు.500/-లకు పెంచాలి.
5. జిఓ 330 విద్య, తేది. 10.08.1983 ద్వారా అమలు జరిపిన భాషా పండితుల అప్‌గ్రేడేషన్ ఉత్తర్వులను రద్దు చేస్తూ యిచ్చిన యాక్ట్ 1/2005ను ఆమోదించిన తేదీ నుండి మాత్రమే అమలు చేసే విధంగా చట్టాన్ని సవరించాలి. భాషా పండితుల నుండి రికవరీ చేసిన బకాయిలను తిరిగి చెల్లించాలి.

పై సమస్యలను సత్వరమే సానుకూలంగా పరిష్కరించాలని కోరుతున్నాము.

భవదీయులు

(ఎన్. నారాయణ)　　　　(ఐ. వెంకటేశ్వరరావు)
అధ్యక్షులు　　　　　　ప్రధానకార్యదర్శి